తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org


కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శనివారం, 19.10.2024 | పేజీలు : 08

Follow :



# ఉపాధి ఊతం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

- ఈ నెలాఖరు వరకు ప్రవేశాలకు అవకాశం
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
- అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని హితవు



బోధన్, అక్టోబర్ 18 ( జనంసాక్షి ) : మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ) దోహదపడతాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఆయా జిల్లాలలో నెలకొల్పిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాలకు సంబంధించిన ప్రగతిపై శుక్రవారం ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఏటీసీ కేంద్రాలను అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని, ఈ నెలాఖరు లోపు పూర్తి స్థాయిలో ప్రవేశాలు జరిగేలా చొరవ చూపాలని సూచించారు. వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. ప్రవేశాల ప్రక్రియను వేగవంతం చేయాలని, ఏటీసీ కేంద్రాల గురించి అవగాహన పెంపొందించేందుకు వీలుగా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఏటీసీ కేంద్రాలలో శిక్షణ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఒకటిరెండు రోజుల్లోనే తాను క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలిస్తానని అన్నారు. తొలి విడతగా జిల్లాలోని నిజామాబాద్, బోధన్, కమ్మర్పల్లిలో ఏటీసీ కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ఐ.టీ.ఐ ప్రాంగణాలలోనే ఏటీసీ కేంద్రాలను కొనసాగిస్తూ, ఆయా కోర్సులలో శిక్షణను ప్రారంభించడం జరుగుతుందని, త్వరలోనే అన్ని వసతులు, సదుపాయాలతో నూతన భవనాలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. ఏటీసీ కేంద్రాలలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ ( ఒక సంవత్సరం కాల వ్యవధి) కోర్సు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్స్ ( ఒక సంవత్సరం), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ ( ఒక సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్-మెకానికల్ (రెండు సంవత్సరాలు), అడ్వాన్స్డ్ సీ.ఎన్.సీ మషీనింగ్ టెక్నీషియన్ (రెండు సంవత్సరాలు), మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్ (రెండు సంవత్సరాలు) కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ కోర్సులను పూర్తి చేసుకున్న వారికి వారి సామర్థ్యాన్ని బట్టి వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, ప్రభుత్వరంగ సంస్థల్లోనూ ఉద్యోగాలు పొందేందుకు ఈ అధునాతన కోర్సులు దోహదపడతాయని కలెక్టర్ సూచించారు. స్వయం ఉపాధిని ఏర్పర్చుకుని పారిశ్రామికవేత్తలుగా

మిగతా 2లో..




## ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 18 (జనంసాక్షి):** ట్రాఫిక్ నియంత్రణలో భాగముగా కరీంనగర్ సి.పి. అభిషేక్ మొహంతి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్స్ కరీముల్ల ఖాన్, పర్స రమేష్ సిబ్బంది తో కరీంనగర్ పట్టణం లోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ముందు నాకా బందీ నిర్వహించి రియలైజేషన్ ఫైన్స్, నెంబర్ ప్లేట్ టాంపరింగ్ వాహనాలపై వెహికిల్ చెకింగ్ చేయడం జరిగింది. ఇందులో బాగంగా నెంబర్ ప్లేట్ టాంపరింగ్, సౌండ్ పొల్యూషన్, వెహికిల్స్ పై ఉన్న ఈ చల్లన్స్ సుమారు ( 62) వెహికల్స్ ను అన్ లైన్ ద్వార జరిమానా కట్టించారు, నెంబర్ ప్లేట్ టాంపరింగ్, సౌండ్ పొల్యూషన్ ఉన్నచో కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కరీముల్ల ఖాన్ హెచ్చరించడం జరిగింది. కరీముల్ల ఖాన్ మాట్లాడుతూ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపకూడదని, సైలెన్సర్ లు మార్చి ధ్వని కాలుష్యానికి కారకులు కావద్దని, రాంగ్ రూటులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు.




## గుట్టుగా గంజాయి దందా

**రాయికల్ అక్టోబర్18 (జనం సాక్షి ):** రాయికల్ పట్టణంలోని భీమన్న గుడి వెనకాల వంటశాలలో ఇద్దరు యువకులు గుర్తుచప్పుడు కాకుండా గంజాయి చాప కింద నీరులా పట్టణంలో విస్తరించింది. సంతోషం..! వచ్చినా కష్టం..! వచ్చినా సందర్భం ఏదైనా యువత గంజాయి మత్తులో ఎంజాయ్ చేస్తున్నారు. పాఠశాలలో చదివే విద్యార్థుల నుంచి కళాశాలకు వెళ్లే విద్యార్థుల వరకు గంజాయి బారిన పడి జీవితాలను ఆగం చేసుకుంటున్నారు. గంజాయి మత్తులో యువత ఏం చేస్తున్నారో అర్థం కాక తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. పట్టణంలోని ఓ భీమన్న గుడి వెనకాల వంటశాలలో ఇద్దరు యువకులు గంజాయి పడుతుండగా భీమన్న గుడి యూత్ సభ్యులు అటు వెళ్లగా వారిని చూసి పారిపోయిన ఇద్దరు యువకులు ఇలా మత్తులో యువత తాగుతూ జీవితాలను నాశనం చేసుకుం టున్నారని అని తల్లిదండ్రులు వాపోతున్నారు. గంజాయి మత్తులో పిల్లలు చేసే వికృత చేష్టలకు తల్లిదండ్రులు బయటకు చెప్పుకుందామంటే. పరువు పోతుందని. చెప్పుకుంటే ఎలాంటి ప్రమాదం సంభవిస్తుంధోనని తల్లిదండ్రులు లోలోన కుమిలిపోతున్నారు.

# ఊరూరా.. వాడవాడలా..

**విజయవంతంగా బీజేపీ సభ్యత్వ నమోదు ..: బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి**



**రామగుండం,జనంసాక్షి:** రామగుండం నియోజకవర్గంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా నడుస్తుందని. బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి అన్నారు. శుక్రవారం కుందనపల్లి.రామగుండం రైల్వే స్టేషన్. గోధావరిఖని లక్ష్మీ నగర్ చౌరస్తాలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఊహించని స్పందన లభిస్తుందని,దీనితో రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం తధ్యమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని. దేశీయత.ఆర్థిక స్వావలంబన.ప్రపంచ వేదికపై భారత ప్రతిష్ట వంటి అంశాల్లో మోడీ నాయకత్వం కీలకపాత్ర పోషిస్తోందని అన్నారు.నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పథకాలు దేశంలోని ప్రతి వ్యక్తికి మేలు చేస్తాయని. అందుకే ప్రజలు పెద్ద ఎత్తున బీజేపీ పార్టీలో సభ్యత్వం తీసుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథాలను సమర్థిస్తున్నారని అన్నారు.ప్రధాని స్ఫూర్తితో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతమవుతోందని.

మిగతా 2లో..

## నేడు బిచ్కుందలో ముస్లింల ర్యాలీ

**ప్రతి పాల్గొనాలని పిలుపు**



**బిచ్కుంద అక్టోబర్ (జనంసాక్షి)** మహ్మద్ ప్రవక్త పై యతి నర్సింగానంద్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ముస్లింలు ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ తమ విధిగా పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం యువకులు మాట్లాడుతూ అన్ని మతాల వారు సమానంగా మన దేశంలో జీవిస్తారని, లౌకిక దేశంలో అన్మదమ్ముల్లా కలిసి ఉంటున్నామన్నారు. ఏ మతాన్ని కించ పరిచే విధంగా

# సమాచార హక్కు చట్టం.. వజ్రాయుధం



**అధికారులు ఏ సమాచారాన్ని అయినా విధిగా ప్రజలకు ఇవ్వవలసిందే**

**సమాచార కమిషనర్లను వెంటనే నియమించాలి : సి.సి.ఆర్**

**శంకరపట్నం జనంసాక్షి:** సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం లాంటిదని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యుడు తాళ్ల సురేష్ పేర్కొన్నారు కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే దానిపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరణ పొందే వీలు ఉంటుందన్నారు. సమాచార హక్కు చట్టం కింద వివరణ అడిగినప్పుడు అధికారులు స్పందించి వెంటనే దానికి సంబంధించిన వివరణ పత్రాలను విధిగా అందించాలని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం కింద అధికారులు వివరణ ఇవ్వకపోతే వారిపై చట్టపరమైన చర్యలకు కూడా ఉంటాయన్నారు. గత ప్రభుత్వ పాలనలో సమాచార కమిషనర్లను నియమించలేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సమాచార కమిషనర్లను వెంటనే నియమించాలని ఆయన డిమాండ్ చేసారు. వేల సంఖ్యలో సమాచార హక్కు చట్టం కింద వేసిన దరఖాస్తులు అలాగే ఉన్నాయని, వెంటనే వాటిని పరిష్కరించాలంటే సమాచార కమిషనర్లను నియమించి వాటికీ పరిష్కార మార్గం చూపలన్నారు. ముఖ్యంగా గతంలో మాదిరిగానే సమాచార హక్కు చట్టం అనే పాఠ్యంశాన్ని పదవ తరగతి తిరిగి చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, చంద్రకాంత్, దేవరాజు, మోరే సుదర్శన్, రంగుల రవి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో అడ్మిషన్లను వేగవంతం చేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**
అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లలో నూతన కోర్సుల్లో అడ్మిషన్ లను వేగవంతం చేయాలని కార్మిక, ట్రైనింగ్ ఫ్యాక్టరీ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాల కలెక్టర్లు, ఐ. టి. ఐ. ప్రిన్సిపల్స్ తో కార్మిక, ఎంప్లాయిమెంట్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లలో కొత్తగా ఆరు కోర్సులను ప్రారంభించడం జరిగిందని, అడ్మిషన్ ల ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాల వారీగా అడ్మిషన్ల ప్రక్రియను ఆయన సమీక్షించారు. ఇందుకు ఆయా జిల్లాల కలెక్టర్లతో కలిసి విస్తృత ప్రచారం చేసి వెంటనే అడ్మిషన్స్ పూర్తిచేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఆరు కోర్సులకు సంబంధించిన సీట్ల వివరాలను ప్రచారం చేయాలని, విద్యార్థులకు అవగాహన కల్పించి అడ్మిషన్లను పూర్తి చేయాలని ఐ.టీ. ఐ. ప్రిన్సిపల్స్ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఐ.టీ. ఐ. కన్వీనర్ జి. ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి అంత్యక్రియలకు ఆర్థిక సాహాయం




### రూ.10వేలు అందించిన మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి

**వీణవంక (జనంసాక్షి)**
వీణవంక మండలంలోని మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కర్రే దేవరాజు (38) బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు యాదవ సంఘం మాజీ అధ్యక్షులు గురువారం అనారోగ్యంతో మృతి చెందగా ఇట్టి విషయం తెలుసుకున్న మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల్ ఎల్లారెడ్డి. మృతి చెందిన కర్రే దేవరాజు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతుగా 10000 పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్. ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్. ఉపాధ్యక్షులు గోనెల పెద్దులు. గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి .కోశాధికారి పూదరి రమేష్. దూలం నరేష్. వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా. ఎండి షాబొద్దీన్. మాజీ వార్డ్ మెంబర్ రాయణవేణి స్వరూప-చంద్రయ్య. మాజీ వార్డ్ మెంబర్ బండారి రజిత- రవి పటేల్. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల సమ్మయ్య. మేకల కోమాల్ రెడ్డి. నల్లవెల్లి భవాని శంకర్. తో పాటు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని దేవరాజు అంతిమ యాత్ర కు కన్నీటి వీడ్కోలు తెలిపారు

# ప్రతి రైతు బంగారు బాటలో నడవాలి

**- రైతుల క్షేమమే మాకు కావాలి ఎమ్మెల్యే**
**- ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు కాంగ్రెస్ నాయకులు**



గాంధారి అక్టోబర్ 18 జనం సాక్షి: రైతు క్షేమమే మాకు కావాలి,రైతు బాగుంటేనే మనమందరం బాగుంటాం గాంధారి మండల కేంద్రంలోని పోచమ్మ రేవు వాగు పై వంతెనతో పాటు లింగంపేట్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి 4.9 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, శుక్రవారం మండల కేంద్రానికి చెందిన రైతులు మర్యాదపూర్వకంగా హైదరాబాద్ లో కలిశారు. శాలువాతో సన్మానం చేశారు. వాగు పై వంతెన లేక పోవడంతో వర్షాకాలంలో రైతులు పంట పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బందులు పడే వారమని, ప్రస్తుతం వంతెన తోపాటు బీటి రోడ్డు మంజూరు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ తాడ్వాయి సంతోష్, కాలభైరవ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సంతోష్, రైతులు ఎంద్రాల గోపాల్, శ్రీనివాస్, తాడ్వాయి విట్టల్, పత్తి రవి, చిర్కూర్ రవి, తాడ్వాయి నరేష్, సాయిలు, ప్రతి కుమార్,ఉప్పు కాశరం, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన**

## ప్రైవేటు ఆసుపత్రులపై అనుమానం

**- ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్**



సైదాపూర్ అక్టోబర్ 18( జనం సాక్షి) హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో గురువారం రోజున జరిగిన ఘటనలో ఎనిమిది నెలల పసిపిండం ఎమర్జెన్సీ వార్డులోని బాత్రూమ్ లో ఎనిమిది నెలల మృత అడ శిశువును వదిలేసి వెల్లడం వెనకాల ప్రయివేటు ఆసుపత్రుల ప్రమేయం ఉన్నట్లుగా ఒక ప్రకటనలో ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్ అనుమానం వ్యక్తం చేశారు. సైదాపూర్ విలేకరులతో మాట్లాడుతూ డ్యూటీ లో ఉన్న డాక్టర్లుకు తెలియకుండా అదేవిధంగా అసుపత్రిలో ఎలాంటి ఒపి నమోదు చేసుకోకుండా సిసి కెమెరాల నిఘాలో చిక్కకుండా ఇంతటి ఘటన జరిగిందంటే ఇది తప్పకుండా ఏదో రాజకీయ కుట్రనా?లేదా ప్రయివేటు అసుపత్రులు డబ్బులు దండుకొవడానికి ప్రభుత్వ ఆసుపత్రిపై ఖురద జల్లే కుట్రనా? అనేది తేలియకుండా ఉందని అయన అన్నారు. మొన్న గర్భిణీ స్త్రీల ప్రసవవేధన జరగకముందే ఈ ఘటన చోటుచేసుకోవడం అనేది అనేక అనుమానాలకు తావిస్తోందని అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు అందరూ కూడా హుజురాబాద్ నియెజకవర్గంలో హుజురాబాద్ జమ్మికుంటలో ప్రయివేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్నవారేకావడం గమనార్హం కావున తక్షణమే సంబధిత అధికారులు మరియు పోలీసు అధికారులు ఎరియ అసుపత్రిలో మరియు హుజురాబాద్ జమ్మికుంటలోని స్త్రీలవైద్య నిపుణుల అసుపత్రిలో సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల వంద ఊర్ల ప్రజలకు ప్రభుత్వ అసుపత్రిపై నమ్మకంపోకుండా చూడాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.



# మృతుడికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాళి

**వీణవంక అక్టోబర్ 18 (జనం సాక్షి)**
వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్రే దేవరాజ్ గురువారం అనారోగ్యంతో మృతి చెందిన కర్ర దేవరాజు భౌతిక గాయాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. శుక్రవారం పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలియజేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ కర్రె దేవరాజు బిఆర్ఎస్ పార్టీ కు చేసిన సేవలను కొని ఆడారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. వారి వెంట మండల నాయకులు ముసిపట్ల తిరుపతిరెడ్డి. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

కోనరావుపేట(జనంసాక్షి):వెంకట్రావుపేట గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన చెరుకుపల్లి మల్లవ్వ నరసింహారెడ్డిలకు రూ. 60వేల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాలుక సత్యం మాజీ ఎంపీటీసీ పల్లె మంజుల రవీందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు జోర్రీగ వెంకటేశం ఉపాధ్యక్షులు మంతెన నరేష్,యూత్ అధ్యక్షులు నాలుక వేణు కార్యకర్తలు చెరుకుపల్లి మాధవరెడ్డి చెరుకుపల్లి భాస్కర్ రెడ్డి చెరుకు పెల్లి లచ్చిరెడ్డి పారిపెల్లి శ్రీనివాసరెడ్డి కుమ్మరి మల్లయ్య పల్లం లింగయ్య నాలుక ప్రశాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా చెరుకు పెల్లి మల్లవ్వ నర్సింహారెడ్డి ముఖ్యమంత్రి, నియోజకవర్గ శాసనస భ్యులు ఆది శ్రీనివాస్‌లకు ధన్యవాదములు తెలిపారు



# నేడు ఉచిత వైద్య శిబిరం ..

గోదావరిఖని, జనం సాక్షి:
అర్జీ వన్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో మాత రిసెర్చి ఇనిస్టిట్యూట్ సంస్థ అద్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం ను గోదావరి ఖని ఆర్.సి.ఓ.ఏ క్లబ్ లొ అక్టోబర్ 19 న శనివారం ఉదయం 10.00 గం.ల నుండి సా:6.00 గం.ల వరకు నిర్వహించనున్నారని అర్జీ వన్ ఏరియా అధికార ప్రతినిధి కిరణ్ బాబు ఒక ప్రకటన తెలిపారు. ఈ శిభిరం నందు వైద్యులు విశ్వనాధ మహర్శి ఆయుర్వేద నిపుణులు ఇంగ్లీష్ మందులచే తక్కువ కాని వ్యాధులకు వివిధ ఆనారోగ్య సమస్యలు, చర్మ వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు, గుండె దడ, బిపి, షుగర్, థైరాయిడ్, మల బద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీలకు సంబంధించిన వ్యాధుల నివారణకు ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ఇతర వివరాలకు గాను అయుర్వేద స్పెషలిస్టు సెల్ నెం 98495 74706 సంప్రదించాలని అయన కోరారు. ఈ అవకాశమును పారిశ్రామిక ప్రాంత ప్రజలు సింగరేణి ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

# ఊరూరా.. వాడవాడలా..

ప్రజల్లో దేశ అభివృద్ధి పట్ల ఉత్సాహం పెరుగుతోందని. పార్టీలో సభ్యత్వం చేసుకున్న ప్రతి ఒక్కరికి ఈ సంధర్బంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విధానాలు ప్రజల్లోకి చేర్చేందుకు.ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో చిలువేరు కుమార్.శ్రీకాంత్.జన్నంపల్లి కృష్ణారెడ్డి,రాపోలు రవిందర్ రావ్.మేకల రాజెంద్ర ప్రసాద్.బుక్యా రాంసింగ్.కలవేణి నర్సింగ్, పార్టీ నేతలు. కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు బిచ్కుందలో ముస్లింల ర్యాలీ

మాట్లాడటం సరికాదన్నారు. ముస్లిం మనోభావాలను దెబ్బ తీసే విధంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యతి నర్సింగానంద్ వ్యాఖ్యలపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు స్పందించాలన్నారు. అతనిపై వెంటనే కేసులు నమోదు చేసి, ఈ తరహా వ్యాఖ్యలు ఎవరూ చేయకుండా కట్టడి చేయాలని డిమాండ్ చేశారు.

# ఉపాధి ఊతం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

స్థిరపడవచ్చని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సులలో చేరేందుకు అర్హులని తెలిపారు. ఎస్సెస్సీ మెమో, టీ.సీ, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్, ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని సూచించారు. ప్రవేశాలకు ఈ నెల 31 చివరి తేదీ అయినందున గడువులోపు అర్హత, ఆసక్తి కలిగిన వారు ఏటీసీ కేంద్రాలలో నిర్దేశిత కోర్సులలో ప్రవేశాలు పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని పని దినాలలో ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిజామాబాద్ ప్రభుత్వ బాలుర(పాత) ఐ.టీ.ఐ, బోధన్ ప్రభుత్వ ఐ.టీ.ఐ, కమ్మర్పల్లి ప్రభుత్వ ఐ.టీ.ఐలో ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, సంబంధిత ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

### మృతి చెందిన రాజన్న కోడె



**కోనరావుపేట(జనంసాక్షి):**
కనగార్తికి చెందిన బడే స్వామి దాస్ కు ఈనెల 1న వేములవాడ రాజన్న ఆలయ అధికారులు కోడెను పంపిణీ చేశారు. పంపిణీ చేసిన సమ యంలోనే అనారోగ్యంతో ఉన్న కోడెకు గత 15 రోజులుగా చికిత్స అందించినప్పటికీ మృతి చెందింది.

### గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

రామగుండం, జనంసాక్షి:అంతర్గం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శుక్రవారం. మండల పశు వైద్యాధికారి పల్లె ప్రసాద్ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా గేదెలు. ఆవులు. ఎద్దులకు గాలికుంటు వ్యాధులు సోకితే గుర్తించాల్సిన లక్షణాలపై అవగాహన కల్పించారు సిబ్బంది చంద్రశేఖర్. నర్సయ్య. గోపాల మిత్ర సభ్యులు తిరుపతి. శ్రీనివాస్. సంజీవ్. రైతులు పాల్గొన్నారు.



# 5స్టార్ రేటింగ్ సాధించిన ఓసీపీ-1 గని

## ఓసీపీ-1 ప్రాజెక్టు అధికారి ఎన్. రాధాకృష్ణ



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 18 (జనంసాక్షి)** : భారత ప్రభుత్వ ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆఫీస్ వారు ఉత్తమ పనితీరు కనబరచిన గనలలో సింగరేణి నుండి ఓసీపీ-1 గని 5 స్టార్ రేటింగ్ ప్రకటించడం జరిగిందని ఓసీపీ-1 ప్రాజెక్టు అధికారి ఎన్. రాధాకృష్ణ తెలిపారు. శుక్రవారం ఏజెంట్ కార్యాలయంలో విలేకరులతో మాట్లా డుతూ... బొగ్గు అండ్ లిగ్నైట్ గనుల పనితీరును స్వీయ మూల్యాం కనం చేయడం, బొగ్గు, లిగ్నైట్ కోసం స్టార్ రేటింగ్ విధానం భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కోల్‌చే రూపొందించబడిందని, 2019 నుండి అమలు చేయబడుతుందని. 2022-23 పూర్తయిన సంవత్సరానికి, కోల్ కంట్రోలర్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ భారత ప్రభుత్వ ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆఫీస్ వారు ఉత్తమ పనితీరు కనబరచిన గనులలో సింగరేణి నుండి ఓసీపీ-1 గని 5 స్టార్ రేటింగ్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. సింగరేణి సంస్థలో ఉన్న అన్ని గనులు మరి యు ఓసీలలో ఓసీపీ-1 మొత్తం 91 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచినదన్నారు. బొగ్గు శాఖ మంత్రిచే ఢిల్లీలో ఈ నెల 21వ తేదీన ఈ బహుమతిని అందుకోనున్నట్లు తెలిపారు. ఈ మూల్యాంకనలో గని కార్యకలాపాలు, పర్యావరణం, సాంకేతిక పరిజ్ఞా నం, ఆర్థిక పనితీరు, ఆర్అండ్ఆర్, ఉద్యోగి సంక్షేమం, రక్షణ, ఉద్యోగ భద్రత వంటి ప్రమాణాలలో ఓసీపీ-1 ఉత్తమ పనితీరును కనబరిచి 5 స్టార్ రేటింగ్ సాధించేందుకు కృషి చేసిన మేనేజర్, ఉద్యోగులను, సూపర్‌వైజర్లను, అధికారులను, దీనికి సహకరించిన, యూనియన్లను ప్రత్యేకంగా కృతజ్ఞతలు పీఓ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘనత సాదించేందుకు దోహదపడిన, కృషి చేసిన ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్, ఉద్యోగులను, సూపెర్వైసర్లను, అధికారులను, దీనికి సహకరించిన, యూనియన్లను, జిఎం ఎన్. సుధాకర్ రావు ప్రత్యేకంగా అభినందించారని, ఇదే స్పూర్తిని కొనసాగిస్తూ మన కంపెనీకి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన కోరారు.

# మంత్రి శ్రీధర్ బాబు చొరవతో గ్రామీణ రహదారులకు మహర్దశ

## మంథని నియోజక వర్గానికి సిఆర్ఆర్ కింద 25 కోట్లు నిధులు మంజూరు



**మంథని, (జనంసాక్షి)** : తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో మంథని నియోజక వర్గంలోని గ్రామీణ రహదారులకు మహర్దశ రానున్నది. మంథని నియోజకవర్గంలోని పలు రోడ్ల నిర్మాణానికి గాను ప్రభుత్వం 25 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామం వద్ద పిడబ్ల్యుడి రోడ్ నుండి ఎల్ మడుగు వరకు వయా ఖానాపూర్ 5 కిలోమీటర్ల రోడ్డు వెడల్పు కొరకు 7 కోట్ల నిధులు, కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్ నుండి పెంచికల్ పేట వరకు రోడ్డు వెడల్పు మూడు కిలోమీటర్లకు 4 కోట్ల నిధులు, రాజాపూర్ బ్రిడ్జి, రోడ్డు కోసం రాజాపూర్ నుండి మంగపేట (కమాన్ పూర్) వరకు 3 కోట్ల ఐదు లక్షలు నిధులు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం లోని ఓడిపిలవంచ గ్రామంలో ఒడిపిల వంచ నుండి గూడూరు వరకు రోడ్డు కొరకు 2.5 కిలోమీటర్లకు 3 కోట్ల నిధులు, గుంద్రాత్ పల్లి గ్రామం నుండి గుంద్రాత్ పల్లి నుండి ఉట్లపల్లి పోచమ్మ టెంపుల్ 2 కిలోమీటర్లు 2 కోట్ల నిధులు, పిడబ్ల్యుడి రోడ్డు టు దామరకుంట నుండి మానేరు (ఆరేంద) వరకు 2 కిలోమీటర్లు 2 కోట్లు నిధులు, పిడబ్ల్యుడి రోడ్డు నుండి ధన్వాడ గ్రామం వయా బూడిది పల్లి వరకు 3.7 కిలోమీటర్ల రోడ్డు 3 కోట్ల 95 లక్షలు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరగా తెలంగాణ ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో మంథని నియోజకవర్గానికి 25 కోట్ల రూపాయల నిధులు పై రోడ్డుకు మంజూరు కావడం జరిగింది. మంథని, కమాన్ పూర్ , కాటారం మండలాలకు రోడ్లకు నిధులు మంజూరుకు కృషిచేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకి మంథని, కమాన్ పూర్,కాటారం మండలాల, గ్రామాల ప్రజలు, ఇతర గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచంద్ర ని కలిసిన పోతరవేని



**మంథని, (జనం సాక్షి)** : జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్ర ని బీజేపీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి కుమార్ శుక్రవారం ఎన్టీపీసీ జ్యోతి భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. పెద్దపల్లి జిల్లాలో బడుగు, బలహీన వర్గాలు పలు రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్న విషయమై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్ర తో చర్చిస్తూ వారికి న్యాయం చేసే విధంగా సమస్యలను జాతీయ నేతల దృష్టికి తీసుకువెళ్లాలని పలు అంశాల విషయమై వారితో చర్చించారు. ఈ విషయంలో రామచంద్ర సానుకూలంగా స్పందించి తగిన రీతిలో పెద్దపెల్లి జిల్లా ప్రజలకు న్యాయం చేసే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని ఎందుకంటే తనకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన పెద్దపల్లి జిల్లాకు ప్రప్రధమంగా న్యాయం చేసే విధంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఇక్కడ సమస్యలను రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో దృష్టి సారించే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. తమ విన్నపంపై సానుకూలంగా స్పందించడం పట్ల క్రాంతి ఈ సందర్భంగా తెలియజేశారు.

# క్రికెట్ పోటీలు ప్రారంభించిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్



**గంభీరావుపేట అక్టోబర్ 18 జనం సాక్షి**గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ లక్ష్మి గారి అధ్యక్షతనస్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోఆర్డినేటర్ పాక ధర్మపురిగారి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించడం జరిగింది.క్రికెట్ పోటీల కార్యక్రమ ప్రారంభాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అనేవి విద్యార్థుల యొక్క శారీరక, మానసిక వికాసము మరియు వినయాన్ని అలవర్చడమే కాకుండా జీవిత భవిష్యత్తును కూడా మలుపు తిప్పడంలో ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఎంతగానో ఉపయోగపడతాయనిమానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ క్రికెట్ పోటీలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారుఇట్టి కార్యక్ర మంలో టీచింగ్,నాన్ టీచింగ్,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని తెలియ చేసారు .

# రక్షణ దళంలో ఉద్యోగం సాధించిన యువతికి ఘనంగా సన్మానం

**పిట్లం,అక్టోబర్18,(జనం సాక్షి)** మండల పరిధిలోని మార్ధండ గ్రామానికి చెందిన సొసైటీ మాజీ వైస్ చైర్మన్ వాసారి రాములు హన్నవ్వ కూతురు గత సంవత్సరం భారత రక్షణ దళంలో(బిఎస్ఎఫ్)ఉద్యోగం సాధించి, ట్రైనిఒంగ్ పూర్తి చేసుకుని శుక్రవారం గ్రామానికి వచ్చిన సందర్భంగా కుటుంబ సభ్యులు,గ్రామస్థులు ఘనంగా సన్మానం చేసి,అభిన ందించా రు.ఈ సందర్భంగా పలువురు భారత రక్షణ దళంలో ఉద్యోగం సాధించి ,గ్రామానికి మంచి పేరు తెచ్చినందుకు హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు

# 20న ఆయుర్వేద వైద్య శిభిరం

**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 18 (జనంసాక్షి)** : మాతా రిసెర్చ్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంతో ఈ నెల 20న 8వ ఇంక్లైన్ కాలనీలోని సిఇఆర్ క్లబ్ నందు ఆయుర్వేద వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు డిజిఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గం.ల నుండి మధ్యాన్నం 1 గంట వరకు సిఇఆర్ క్లబ్ నందు ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాధ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నారు. కావున ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మరియు పరిసర గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్య శిభిరంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా మాజీ శాసన సభ్యుడు బాల్కసుమన్ జన్మదిన వేడుకలు




**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 18 (జనంసాక్షి)** : తెలంగాణ రాష్ట్ర విద్యార్థి ఉద్యమ రథసారథి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ చెన్నూరు శాసనసభ్యులు మంచిర్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం 8వ కాలనీలో టీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం వలియొద్దీన్ ఆధ్వర్యంలో శ్రీ వాణి ప్లే స్కూల్లో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణి చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్గూళ్ల లక్ష్మణ్‌కుమార్, హెచ్ఎంమానస,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కోమురం భీమ్ వర్ధంతి



**రాయికల్ అక్టోబర్ (జనం సాక్షి)** :రాయికల్ పట్టణం లోని కొమరం భీం విగ్రహం వద్ద ఆదివాసి జెఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంతం రవీం దర్ ఆధ్వర్యంలో కొమరం వర్ధంతి కార్యక్రమం నిర్వహించగా, ఇట్టి కార్యక్రమానికి హాజరైన సందర్భ ంగా తహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం మాట్లాడుతు కొమురం భీమ్, తెలంగాణ విముక్తి కోసం నైజాం కు వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజన ఉద్యమ నాయకుడు. ఆయన ఆదిలాబాద్ అడవులలో, గోండు కుటుంబంలో జన్మించారు. గిరిజన గోండు తెగకు చెందిన కొమరం చిన్నూ-సోంబాయి దంపతులకు ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో 1901 సంవత్సరంలో జన్మించారు. పదిహేనేళ్ల వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా, కొమరం కుటుంబం కరిమెర ప్రాంతంలోని సర్ధాపూర్ కు వలస వెళ్లింది. కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడారు. ఇతను అడవిని జీవన ఉపాధిగా చేసుకొని,అన్ని రకాల నిజాం అధికారాలను అనగా న్యాయస్థానాలు, చట్టాలు వ్యతిరేకంగా .అతను నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్ (భూమి. అడవి.నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందారని ఆయన పోరాట స్ఫూర్తిని యువతరం ఆదర్శంగా తీసుకొని సమాజ నిర్మాణానికి తోడ్పడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్,నాగేం దర్,అభిలాష్, సతీష్,వినోద్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ బాలిక దినోత్సవ ముగింపు వేడుకలు



**సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 18 (జనం సాక్షి)**హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా గత 15 రోజుల పాటు కుంగ్ ఫు మాస్టర్ ఒడ్నాల శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు రేపు శనివారం సిరిసిల్ల లోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు హెల్పింగ్ హార్ట్స్ వ్యవస్థాపకులు కె. పున్నంచందర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధికా జైస్వాల్, జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీరాజం, డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ కమటం అంజయ్య హాజరౌతున్నట్లు పేర్కొన్నారు.ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పున్నంచందర్ తెలిపారు.ఈ శిక్షణ శిబిరంలో కుంగ్ ఫు మాస్టర్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కర్ర సాములో నైపుణ్య పరీక్షలను నిర్వహించి సర్టిఫికెట్ లు, ఉత్తమ ప్రతిభ కనబర్చిన బాలికలకు, మహిళలకు మెడల్స్ ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు.

## బిసి మహిళా అయినందుకే కొండా సురేఖ పై ముప్పేట దాడినల్లా సూర్యప్రకాష్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనంసాక్షి )**తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ బిసి మహిళా అయినందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వంలోని అగ్రకులాలు ముప్పెట దాడి చేస్తున్నారని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నల్లా సూర్యప్రకాష్ విమర్శించారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ, సినిమా రంగంలోని ఆధిపత్య కులాలు ఉద్దేశపూర్వకంగానే ఒక బిసి మహిళా మంత్రి కొండా సురేఖపై రాజకీయ దాడి చేస్తున్నారని ఆయన విమర్శించారు.బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రం ప్రధాన రాజకీయ పార్టీలు బీఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం,లు ప్రజా సమస్యలను గాలికొదిలేసి హైడ్రా, మూసి చూట్టూ తీరుతున్నారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కుల జనగణన జరిపి చట్టసభల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం వాటా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల మంది ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు కనీస వేతనం రూ 26 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటి సభ్యులు వడ్ల సాయి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకుల స్వంత భవనాలను నిర్మించాలని, బిసి, ఎస్సీ ఎస్టీ, మైనారిటీల సంక్షేమ హాస్టళ్లను ఆధునికరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మారోజు సునీల్ కుమార్,కమిటి సభ్యులు,వడ్ల సాయికృష్ణ,యస్, డి సయ్యద్, వి. యాదగిరి ,నగారపు యెల్లయ్య,గంగ మణి,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ నుండి నాగారపు ఎల్లయ్య సస్పెండ్ వెంకట్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనం సాక్షి)**సిపిఎం పార్టీ నుండి నాగారపు ఎల్లయ్యను సస్పెండ్ చేస్తున్నట్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. సిపిఎం పార్టీలో గత రెండు సంవత్సరాలుగా ఎల్లయ్య ఎలాంటి కార్యక్రమాలకు హాజరు కాలేదని, అనారోగ్య పరిస్థితి వల్ల హాజరు కావడం లేదనీ కార్యక్రమంలో హాజరు కాకపోతే మీపై తగు చర్యలు తీసుకుంటామని పార్టీ నుండి తొలగిస్తామని, రెండుసార్లు నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికీ నోటీసులు పంపినా నోటీసుల కు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. అనారోగ్య కారణం వల్ల రాలేకపోయారని సిపిఎం పార్టీ ఎల్లయ్య పై ఎలాంటి యాక్షన్స్ తీసుకోలేక పోయాము కానీ శుక్రవారం ఇతర సంఘాలలో చేరి పార్టీకి ద్రోహం చేసి చేరడం సిగ్గుమాలిన చర్యగా పరిగణించి, ఎల్లయ్యను సిపిఎం పార్టీ నుండి ఇతర ప్రజా సంఘాల నుండి పూర్తిగా బహిష్కరిస్తున్నామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ ప్రకటనలో తెలిపారు.

## మల్లారెడ్డిపేటలో ఐకెపి సెంటర్ ప్రారంభం



**గంభీరావుపేట అక్టోబర్ 18 జనం సాక్షి** గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటలో మరియు లింగాపూర్ లో ఈరోజు వ్యవసాయ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి మండల అధ్యక్షులు యండి హమీద్ చేతుల మీద ఐకెపి సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది, ఇ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ రైతులకు తూకం విషయంలో ఎలాంటి అవకతవకలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం అన్నారుఈ కార్యక్రమంలో వీరితోపాటు ఐకెపి సెంటర్ సిసి వరలక్ష్మి ఏపిఎఫ్ సుదర్శన్ గారు వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు కొత్తపెల్లి బాల్ రెడ్డి కల్వకుంట్ల లక్ష్మణరావు అల్లే రాజాం ఎడబోయిన ప్రభాకర్ కోటలింగం భూక్య విటల్ జంగంపల్లి గంగరాజు గౌడ్ బోండ్ల సత్తయ్య గెరుగంటి రాజనర్సు, యండి అజాం, ఉప్పుల కృష్ణమూర్తి వంగ రాజారాం రెడ్డి, లు మరియు బీసీ సెల్ అధికార ప్రతినిధి పర్శహనుమాడ్లు జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి,గంగి స్వామి పార్టీ శంకర్,గ్రామ శాఖ అధ్యక్షులు కురెల్లి రామచంద్రారెడ్డి ఆల మల్లారెడ్డి భూమరాజు కిషన్ గౌడ్ సంతు వేణు పర్శరాములు, లచ్చయ్య రాజులు రాజశేఖర్ బాలయ్య అజ్మీరా భాస్కర్, మరియు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సప్తగిరి కాలనీలో రోడ్డు పనులు ప్రారంభం

### పనులు ప్రారంభించిన కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, జనం సాక్షి:**రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్ ఎండి ముస్తఫా, బీసీ విభాగం అధ్యక్షులు రమేష్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జూలకటకదారులు హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.అనంతరం కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డివిజన్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు లిఈరోజు గౌరవ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాలతోలి డివిజన్లో అస్తవ్యస్తమైన రోడ్డు ను మరమతులకు చేయడానికి వారి స్పెషల్ డెవలప్మెంట్ఫండ్ కింద దాదాపుగా 5 లక్షల రూపాయలతో ఈరోజు పనులను ప్రారంభించడం జరిగిందని,డివిజన్ ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల పక్షాన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధికారం చేపట్టిన 8నెలల్లోనే రామగుండం పూర్వవైభవం కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అందులో భాగంగా రామగుండంలో సింగరేణి, జెన్కో సంస్థలు సంయుక్తంగా 800మెగా వాట్ల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారని, మేడిపల్లి ఓసీపీలో 500మెగావాట్ల జల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారని, తిలక్ నగర్లో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటరును ప్రారంభించి మొదటి బ్యాచ్ లో దాదాపుగా 150మందిని ట్రైనింగుకు పంపించారని, రామగుండం అభివృద్ధికై దాదాపుగా 400కోట్ల రూపాయలు తీసుకొచ్చిన దమ్మున్న నాయకుడు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారిని,ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని,అదేవిధంగా డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి నిజాయితీతో, చిత్తశుద్ధితో, నిస్వార్థంగా కృషి చేస్తున్నానని, అతి త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు ప్రారంభం అవుతాయని, తప్పకుండా డివిజన్ ప్రజల ఆకాంక్షకనుగుణంగా, సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, 6వ డివిజన్ నాయకులు శీలం సదానందం, రమణ, రాజయ్య, గట్టయ్య, గుంపుల శ్రీధర్, సలిగంటి ఓదెలు, గోవర్ధన శాస్త్రి, మహిళ అధ్యక్షురాలు మాల్క అర్చన, ఇతర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## బి ఎల్ టి యు లో చేరిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనం సాక్షి)**బహుజన లెఫ్ట్ పార్టీ–బిఎల్ పి,బిఎల్ టీయూ లో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు ,సిఐటీయూ జిల్లా నాయకులు నాగారపు ఎల్లయ్య శుక్రవారం చేరారు.సిపిఎం పార్టీ కామారెడ్డి జిల్లా కమిటి సభ్యులు సిఐటియు జిల్లా కమిటి సభ్యులు తెలంగాణ బీడి అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగారపు ఎల్లయ్య కామారెడ్డి జిల్లా కేంద్రంలో బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నల్లా సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్దిరాములు, వడ్ల సాయి కృష్ణ, మారోజు ,వి. యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట..సొసైటీచైర్మెన్



**పిట్లం,అక్టోబర్18,(జనం సాక్షి)** కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం రైతులు విక్రయించాలని సింగిల్ విండో ఛైర్మెన్ ఒంటరి శపథం రెడ్డి అన్నారు.శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చిల్లర్గి లిమిటెడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాంపూర్ కలాన్,గౌరారం,బండపల్లి,మద్దెల చెరువు,బొల్లక్పల్లి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ పిట్లం క్లస్టర్ మురళీధర్ గౌడ్,ఎంపిడివో కమలాకర్,సంఘం డైరెక్టర్లు,నాయకులు, ఏఈఓ, కార్యదర్శి సంతోష్ రెడ్డి,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం



**పిట్లం,అక్టోబర్18,(జనం సాక్షి)** మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కాశీ రెడ్డి తెలిపారు.ఈ శిబిరంలో నేత్ర వైద్యుడు హరికిషన్ 45మందికి పరీక్షలు నిర్వహించి,చూపు మందగించిన 7గురికి ఆపరేషన్ కొరకు బోధన్ కంటి ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి వేణుగోపాల్,కోశాధికారి బాలు,సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తహాశీల్దార్ కు బిజెపి నాయకుల వినతి



**ఎడపల్లి, అక్టోబర్ 18 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని శుక్రవారం బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) ఆధ్వర్యంలో మండల తహాశీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఒక ఎకరం అంత కన్నా తక్కువగా భూమి కలిగిన రైతులు వరి కోసి సుమారు 10 నుండి 15 రోజులు అయినా కూడా వారి ధాన్యాన్ని పెద్ద వ్యాపారస్తులు కొనకపోవడం వల్ల తీవ్ర ఇక్కట్లు పడుతున్నారన్నారు. అసలే ఋణమాఫీ పథకం అమలు కాకపోవడంతో పాటు రైతు భరోసా రాక, 500 బోనస్ కూడా లేక రైతులు నానా బాధలు పడుతున్నారని అందువల్ల. మండలంలో తక్షణమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తద్వారా చిన్న, సన్న కారు రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు కటకం సుధాకర్, కటకం అరుణ్, దేవర్ల నవీన్, నాయకులు ప్యాట గంగాధర్, కంజరి ప్రదీప్, రఘు, సాయి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



**పెద్దపల్లి,అక్టోబర్ 18(జనంసాక్షి) :** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని పెద్దపల్లి 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ తెలిపారు. వార్డు పరిధిలోని మజీద్ ఏరియాలో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. మురికి కాలువలో పూడికలను తొలగించారు. రోడ్లు, ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలను తొలగించి, క్లోరినేషన్ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సంపత్, అల్క జావాన్ కనుకుంట్ల కరుణాకర్, సిబ్బంది ఈర్ల భూమయ్య , అసంపెల్లి ఎల్లమ్మ, జక్కేనపెల్లి అనంత, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించి,ఏకాగ్రత,పట్టుదల ఏం పొందించుకోవాలిఐపీఎస్

### పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ



**సుల్తానాబాద్,అక్టోబర్ 18(జనంసాక్షి) :** క్రీడల్లో రాణించినప్పుడే ఏకాగ్రత,పట్టుదల పెంపొందుతాయని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన 68 వ పాఠశాలల పెద్దపల్లి జిల్లా స్థాయి అండర్ 14, 17 బాల బాలికల వాలీబాల్ క్రీడా పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించినప్పుడే చదువులో ఏకాగ్రత పట్టుదల పెంపొందుతాయని, పెద్దపల్లి జిల్లా స్థాయి వాలీబాల్ అండర్ 14 బాలికల విభాగంలో డి ప్రియదర్శిని, కే లాస్య, ఖుషి,14 సంవత్సరాల బాలుర విభాగంలో ఏ అద్వైత్, ఎం అక్షిత్, సుశాంత్, 17 సంవత్సరాల విభాగంలో నిఖిల్, లిఖిత మంచి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని, క్రీడల వల్ల శరీరానికి కావలసిన వ్యాయామం, ఆరోగ్యం దృఢంగా ఏర్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ పాల్గొన్నారు.

## రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

### రక్తదానానికి యువకులు ముందుకు రావాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందూప్రియ చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనం సాక్షి)** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రక్తదాతలు వచ్చి రక్తదానం చేయాలని,రక్తం సకాలంలో దొరకకపోవడంతో చిన్నారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని వారికి కావలసిన రక్తాన్ని అందజేయాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉందని,15 రోజులకు ఒక యూనిట్ రక్తము తలసేమియా చిన్నారులకు జీవితాంతం అవసరం ఉంటుందని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ లు రావడం జరుగుతుందని, యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అన్నారు.రక్తదానం చేయాలనుకునే వారు మరిన్ని వివరాల కోసం 9492874006 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కౌన్సిలర్ పాత శివ కృష్ణమూర్తి,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు జమీల్ హైమద్,డాక్టర్ పుట్ల సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్, వెంకటరమణలు పాల్గొన్నారు.

## పద్మశాలి దసరా మేళాలను విజయవంతం చేయండి

### పెద్దపల్లి జిల్లా అధ్ హక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య



**సుల్తానాబాద్,అక్టోబర్18(జనంసాక్షి) :** ఈ నెల 20న హైదరాబాదులో నిర్వహించే పద్మశాలి దసరా మేళా ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని పద్మశాలి సేవా సంఘం జిల్లా అడ్ హక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో చలో హైదరాబాద్ ఎల్బీనగర్ లో నిర్వహించే దసరా మేళ పోస్టర్లును స్థానిక పద్మశాలి సంఘం నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలీల అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి రానున్న రోజుల్లో పద్మశాలీలు అన్ని రంగాలలో రాణించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలీలను ఒకే వేదిక పైకి తీసుకువచ్చి అలై బలై ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని, పున్న గణేష్ నేత, ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, దసరా మేలా చైర్మన్ కౌకుంట్ల రవితేజ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలు ఆదివారం అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ప్రతి ఒక్క పద్మశాలి ని చైతన్య పరిచేందుకే ఈ వేదిక కార్యక్రమమని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం జిల్లా అధ్ హక్ కమిటీ మెంబర్ పెగడ చందు, పద్మశాలి నేతలు కొండ సత్యనారాయణ, పెగడ పరుశ రాములు, కామణి రాజేంద్రప్రసాద్, వలస భాస్కర్, సతీష్, పెగడ ఐలయ్య, ఇప్పకాయల నారాయణ, గుడ్ల సత్యనారాయణ, నల్ల లతోపాటు పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## చనిపోయినా నీళ్లు ఇవ్వరా

### పూసాల గ్రామస్తుల ఆవేదన



**సుల్తానాబాద్,అక్టోబర్ 18(జనంసాక్షి) :** అంత్యక్రియలు జరిగిన తర్వాత స్నానం చేస్తామంటే కనీసం నీరు ఇవ్వని పరిస్థితి మన అధికారులకు ప్రజాప్రతినిధులకుదక్కిందని పలువురు పూసాల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూసల స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కరువై గత రెండు సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పేరుకే స్మశాన వాటిక కానీ అక్కడ ఏ సౌకర్యాలు ఉండవు. ఎన్నోసార్లు అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న వారే లేక స్మశాన వాటిక పరిస్థితి అధ్వానంగా తయారైందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పూసాల గ్రామ స్మశానవాటికనుఆధునీకరించిప్రజలకుఅందుబాటులోకితీసుకురావాలని కోరుతున్నారు.

## ఏ.టి.సి కోర్సుల పై విస్తృత ప్రచారం కల్పించాలి

### పెద్దపల్లి, రామగుండం ఐటిఐ లలో ఏటిసి కేంద్రాల ఏర్పాటు



**పెద్దపల్లి,అక్టోబర్ 18(జనంసాక్షి0 :** జిల్లాలో ఐటిఐ కేంద్రాల లో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాల పై పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని,రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా హైదరాబాదులో ఒకేసారి 65 ఏటిసి కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. మొదటి దశలో 25 ఏటీసీ కేంద్రాలలో ప్రభుత్వం అడ్మిషన్స్ ప్రారంభిస్తుందని, 2 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు కావడం జరిగిందని అన్నారు.మన జిల్లాలో ఉన్న 2 ఏ.టి.సి కేంద్రాలు మొదటి దశలో ఎంపిక కావడం జరిగిందని , ఒక్కో చోట 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు.జిల్లాలోని ఏ.టి.సి లలో అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30, 2024 చివరి తేదీ అని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. గల మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీసీ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులలో 40 సీట్లు ఉన్నాయని, రెండు సంవత్సరాల కాల పరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చ్యువల్ వెరిఫైర్(మెకానికల్),అడ్వాన్స్డ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో 24 సీట్లు ఉన్నాయని తెలిపారు.ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టిస్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. ఐటీఐ పెద్దపల్లి లోని ఏటిసి కేంద్రంలో 172 సీట్లకు 110 పైగా సీట్లు ఇప్పటి వరకు భర్తీ జరిగాయని, రామగుండం ఏటీసీ కేంద్రంలో 35 సీట్లు మాత్రమే నిండాయని, జిల్లాలో ఉన్న యువత యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు.అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం ఐటిఐ తెలంగాణ గౌ ఇన్ ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, టిసి, ఆధార్ కార్డ్) పెద్దపల్లి ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని కోరారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో విస్తృత ప్రచా రం కల్పించాలని కలెక్టర్ కోరారు.అభ్యర్థులు ఎక్కడైనా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రంలో ప్రవేశాలకు కనీస వయసు 14 సంవత్సరాలు మాత్రమేనని అన్నారు.ఏ.టి.సి కేంద్రం భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, కోర్సులకు సంబంధించి అవసరమైన పరికరాల సైతం జిల్లాకు చేరుకున్నాయని అన్నారు. సెలవు దినాలలో కూడా అడ్మిషన్స్ స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతి, పెద్దపల్లి, రామగుండం ఐటిఐ ప్రిన్సిపాల్స్, సురేందర్, పెద్దపల్లి ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, సంబంధితఅధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి. తల మీదే రక్షణ మీదే. ఎస్సై శ్రావణ్ కుమార్



**సుల్తానాబాద్,అక్టోబర్18(జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని త ల మీదే రక్షణ మీదే అంటూ వాహనదారులకు హెల్మెట్ లేకుండా ప్రమాదం జరుగుతే ఆ కుటుంబం పడే బాధలు అంతా ఇంత కావని సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలోని పోలీసులు హెల్మెట్ పై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా అజాగ్రత్తగా వాహనం నడిపి మరణిస్తే ఆ కుటుంబం ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారో ఓదార్చలేమని అన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్క వాహనదారుడు డ్రైవింగ్ నియమాలు పాటించి కచ్చితంగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా అన్నయ్య గౌడ్

### హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**పెద్దపల్లి,అక్టోబర్ 18(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బీసీ గౌడ సామాజిక వర్గానికి చెందిన అన్నయ్య గౌడ్ నియామకం పట్ల పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేన సురేష్ గౌడ్, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, బండారి సునీల్ గౌడ్, దొడ్డుపల్లి జగదీష్, నెత్తెట్ల కుమార్, నాంసాని శ్రీనివాస్, తూముల మహేష్, పెద్దపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు రేగుంట సురేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# కాటన్ పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలి



**సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 18 (జనం సాక్షి)**గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరుతో కాటన్ పరిశ్రమ మునిగే విధంగా దుష్ప్రచారం చేసి కొంతమంది స్వార్థం కోసం వేలాది మంది కాటన్ కార్మికులకు పని లేకుండా చేసిందని కాటన్ వస్త్ర పరిశ్రమలో పనిచేసే కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. కాటన్ వస్త్ర పరిశ్రమలను ఆదుకొని కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ చేనేత జౌళి శాఖ ముందు కాటన్ వస్త్ర పరిశ్రమ కార్మికులు నిరసన వ్యక్తం చేసి చేనేత జౌళి శాఖ అధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కాటన్ వస్త్ర పరిశ్రమ కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం మళ్ళీ బతుకమ్మ చీరల తరహాలో మహిళా సంఘ సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టనుండడంతో కాటన్ పరిశ్రమను ఆదుకునే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. చీరల తయారీలో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన రెండు చీరలలో ఒక చీర కాటన్ రెండు పెట్టి కోట్స్ ఇవ్వాలని ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకుపోయి కార్మికులకు న్యాయం చేయాలని చేనేత జౌలి శాఖ అధికారులను కోరారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు చేపడితే సిరిసిల్లలో ఉన్నటువంటి కార్మికులందరికీ ఉపాధి దొరుకుతుందన్నారు. సిరిసిల్లలో 30 సైజింగులు ఉంటే ఇప్పుడు 10 మాత్రమే నామమాత్రంగా నడుస్తున్నాయన్నారు. వందల సంఖ్యలో ఉన్న కార్మికులు ఉపాధి లేక వలసబాట పట్టారని వెంటనే ప్రభుత్వం ఆర్డర్ లు ఇచ్చి ఆదుకునే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాటన్ వస్త్ర పరిశ్రమ కార్మికులు సైజింగ్ కార్మికులు భయం కార్మికులు తదితరులు కాటన్ అనుబంధ పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరు పట్ల మాజీ ఎంపీపీ కోలేటి మారుతి హర్షం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్ నుండి పెంచికల్ పేట వరకు రోడ్డు వెడల్పు, మూడు కిలోమీటర్లకు 4 కోట్ల నిధులు, రాజాపూర్ బ్రిడ్జి, రోడ్డు కోసం రాజాపూర్ నుండి మంగపేట వరకు 3 కోట్ల ఐదు లక్షలు నిధులు మంజూరు చేయించిన తెలంగాణ ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కమాన్ పూర్ మాజీ ఎంపీపీ కోలేటి మారుతి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజక వర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి దిశలో ముందుకు సాగుతుందని కోలేటి మారుతి స్పష్టం చేశారు.

# ప్రస్తుత పోటీ సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలిమెప్మా పిడి స్వరూప రాణి



**జమ్మికుంట,అక్టోబర్18 (జనంసాక్షి) :** ప్రస్తుత పోటీ సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదుగుతూ, ముందుకు నడవాలని మెప్మా పిడి స్వరూప రాణి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటిలు అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిదిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇందిరా మహిళా శక్తి కాంటీన్ ను మెప్మా పిడి స్వరూప రాణి, డిఎంసి శ్రీవాణి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కోటి మహిళలు కోటీశ్వరులు అనే కార్యక్రమం ఏర్పాటు చేసిందని అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి కింద శ్రీ లక్ష్మి సమాఖ్యలోని సంఘ సభ్యులు గ్రూప్ గా ఏర్పాటు అయి కాంటీన్ ను ఏర్పాటు చేసుకున్నార న్నారు. ఇందులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు వారికీ అందించారు. కాంటీన్ వంటి గ్రూప్ యూనిట్లు, ఇండివిజల్ యూనిట్ లను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదుగలని వారు అన్నారు. అనంతరం ఇండివిజల్ యూనిట్లు 51, గ్రూప్ యూనిట్లు 9 లను పిడి స్వరూప రాణి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సాయిని రమ, వీరన్న, దేశిని రాధ సదానందం, ఎలగందుల స్వరూప శ్రీహరి, మెప్మా ఇంచార్జి టిఎంసి మానస, సీఎల్ ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు విజయ, అనూషలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన అధికారికి ఘనంగా సన్మానం



**రాయికల్,అక్టోబర్ 18(జనం సాక్షి)** :రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో దాదాపు ఐదు సంవత్స రాలుగా లైన్మెన్ గా విధులు నిర్వహించిన కుమార్ జగిత్యాల్లో ని సబ్ స్టేషన్ కు బదిలీ పై వెళ్ళగా లైన్మెన్ కుమార్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఎండి ముజాజ్, కొప్పుల దేవి, ఓరుగంటి భీమరాజ్, మిట్టపల్లి రాజేందర్, బొమ్మ కంటి రాజు, గొడ్డన్ల గోపాల్, కారోబార్ రాజేందర్ అసిస్టెంట్ లైన్మెన్ గంగరాజు, సబ్ స్టేషన్ ఆపరేటర్ ఆర్టిజన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు
## అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్



**పెద్దపల్లి/ఎలిగేడు, అక్టోబర్-18:** మండలంలో పెండింగ్ ఉన్న భూ సమస్యల పరిష్కారానికి పొగడ్బందీ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ఎలిగేడు మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులు వివరాలు తెలుసుకున్న అదనపు కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. మీసేవా కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సకాలంలో వాటిని జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో తహసిల్దార్ బషీరుద్దిన్, నాయబ్ తహసిల్దార్ కిరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 35వ వార్డును పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మేరకు, కామారెడ్డి పట్టణంలో 35వ, వార్డ్ ను శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. కామారెడ్డి పట్టణంలోని 35,వ వార్డ్ లో భవాని నగర్ లో నెలకొన్న సమస్యలను మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఇంకుడు గుంతలు ఉన్న దగ్గర్లో మొరం వేయించడం జరిగింది వచ్చే వెళ్లే ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత,. వార్డ్ కౌన్సిలర్. కృష్ణమూర్తి,చాట్ల వంశీకృష్ణ. కాలనీవాసులు పాల్గొన్నారు.

## పెండింగ్ డీఎలను వెంటనే చెల్లించాలి



**పిట్లం,అక్టోబర్18,(జనం సాక్షి)** పెండింగ్ లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల ఐదు డీఎలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని మార్దండ, హస్నాపూర్, కాంబాపూర్,గోద్మెగాం,కారేగం,చిన్న కొడప్గల్ పాఠశాలాలను సందర్శించి,సమస్యలను సేకరించి,ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరినీ విడనాడాలని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి, రాష్ట్ర కౌన్సిలర్ డాక్టర్ నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లింగం, రాజశేఖర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**బిచ్కుంద అక్టోబర్ (జనంసాక్షి)** శుక్రవారం నాడు జరిగిన జిల్లా పరిషత్ హై స్కూల్ దేవునపల్లిలో జరిగిన నిజామాబాద్ మరియు కామారెడ్డి ఉమ్మడి జిల్లాల చెస్ టోర్నమెంటులో మండలకేంద్రంలో గల రిపుల్స్ పాఠశాల బిచ్కుంద మరియు బాన్సువాడ విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. మనోజ్ఞ అండర్ 14 విభాగం, సాయి దీక్షిత్ అండర్ 14 విభాగం, గణేష్ అండర్ 17 విభాగంలో ఎంపిక అయ్యారని తెలియజేశారు. సంబంధిత ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆర్థిక సాయం అందజేత



**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 18 (జనం సాక్షి)**ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉంటున్న ఫిజికల్ ఛాలెంజ్డ్ పర్సన్ కార్తీక్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా బ్రాంచ్ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి, సెక్రటరీ ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ఎలగందుల మునీందర్ కార్తీక్ ను శుక్రవారం పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేదలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ గైడులు పంపిణి



**రామగిరి, జనం సాక్షి:**సంవత్సరానికి 12వేలు చొప్పున నాలుగు సంవ త్సరాలకాలంపాటు కేంద్రప్రభుత్వ ఆర్థికచేయూతకే డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎక్షామినేషన్ తెలంగాణ వారు నవంబరు 24న నిర్వహించే ప్రతిభ పరీక్షకు ధరఖాస్తు చేసుకున్న కల్వచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు ఎనిమిదవ తరగతి విద్యార్థులకు చేయూతగా కల్వచర్ల విశ్రాంత సింగరేణి ఉద్యోగి వేముల వెంకటేశ్వర్లు మూడు వేల రూపాయల ఖరీధు చేసే %చీవీమీ% గైడులు, నోటుబుక్కులు, పెన్నులను పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయుల సూచనతో ఈ ఆర్థికచేయుతకు ముందుకు వచ్చినట్లు తెలుపుతూ, ఈ పరీక్షలో ప్రతిభ కనబర్చి తాము ఉపకారవేతనం పొందటమేకాకుండా, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు, పాఠశాలకు పేరుతేవాలని దాత వేముల వెంకటేశ్వర్లుతో పాటు, ప్రధానాచార్యులు శోభన్ రావు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవళ్ళ వనజ, గుండేటి సత్యనారాయణ, కుంట వెంకటేశం, ఆడెపు రవి, కంది సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తప్పకుండా సమయపాలన పాటించాలి: ఎంఈఓ



**పెద్ద కొడప్గల్ 18 అక్టోబర్ (జనం సాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో మండల నూతన విద్యాధికారి ప్రవీణ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, రికార్డులను ఎప్పటి కప్పుడు అప్డేట్ ఉంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వల్లబరావు, కమల, పిఆర్టియు మండల అధ్యక్షుడు జగదీష్, మండల ప్రధాన కార్యదర్శి కిషోర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సహాయం



**పిట్లం,అక్టోబర్18,( జ నం సాక్షి)** మండల కేంద్రానికి చెందిన కట్ట హరీష్ రెడ్డి సాఫ్ట్వేర్ ఉద్యోగి ఒక పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందచేశాడు. వివరాల్లోకి వెళ్తే పెద్ద కొడప్గల్ మండల పరిధిలోని పోచారం గ్రామానికి చెందిన ఫాల్కే ఖేతన్ గత సంవత్సరం నీట్ లో ర్యాంకు సాధించి,ఎంబీబీఎస్లో మొదటి సంవత్సరం ఉత్తీర్ణుడ య్యాడు. తన నాలుగేళ్ల చదువుకు అయ్యే ఖర్చును భరిస్తానని, అందుకు గాను ద్వితీయ సంవత్సరం ఫీజు రూ. 1.20లక్షల చెక్కును శుక్రవారం విద్యార్థికి అందచేశారు. పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సహాయం అందచేసిన హరీష్ రెడ్డిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగారెడ్డి కాంగ్రెస్ నాయకులు జొన్నమోహన్ రెడ్డి,దయానంద్ తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ కార్మికుల పొట్టకొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## కాంట్రాక్టర్లతో యాజమాన్యం కుమ్మక్కు
## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**రామగిరి, జనం సాక్షి:**కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పొట్ట కొడుతోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. శుక్రవారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా పంచుతున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం ఎంత మంది కార్మికులకు ఎన్ని డబ్బులు పంచారో వెల్లడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ రూ. 5 వేల చొప్పున లాభాల వాటా పంచితే ఇప్పటి వరకు ఆర్జీ-2 పరిధిలోని సుశీ హైటెక్ కార్మికులకు, ఆర్జీ-3 పరిధిలోని జెమ్కో కార్మికులకు ఎందుకు అందలేదని ఆయన ప్రశ్నించారు. యాజమాన్యం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తోందన్నారు. ఇప్పటి వరకు ప్రతి ఓబీ కంపనీ ఎన్ని నెలు కాంట్రాక్ట్ నిర్వహిస్తే అన్ని నెలలకు గాను నెలకు ఒక మాస్టర్ చొప్పున కార్మికులకు వేతనం చెల్లించడం ఆనవాయితీ కాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కంపనీ సుశీ హైటెక్ ఆర్జీ-2లో సుమారు 700 మంది కార్మికులకు 36 రోజుల వేతనం ఎగవేసినా ఇక్కడి ప్రజాప్రతినిధులు ఎందుకు మిన్నకుం డిపోయారని ఆయన ప్రశ్నించారు. మరోవైపు సుశీ హైటెక్, ఇన్‌ఫ్రా, వీ9 పేరుతో కోమటిరెడ్డి కుటుంబం సింగరేణిని హస్తగతం చేసు కో వాలని కుట్ర చేస్తుంటే ఇక్కడి మంత్రి వారికి సహకరిస్తున్నాడని ఆరో పించారు. రామగుండం ఎమ్మెల్యే కొంత వరకు కార్మికుల పక్షాన ప్రయత్నం చేయగా ఆయనకు ఇక్కడి మంత్రి కళ్లెం వేసినట్లు తెలిసిం దన్నారు. సుశీ కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయంగా రావలసిన 36 రోజుల వేతనాన్ని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఇప్పించాలని అదేవిధంగా యాజమాన్యం బేషరతుగా అందరికీ రూ. 5 వేల లాభాల వాటా చెల్లించి లెక్కలు వెల్లడి చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యానారాయణ గౌడ్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, నాయకులు తగరం శంకర్‌లాల్, దేవ శ్రీనివాస్, బుర్ర శంకర్‌గౌడ్, గాజుల ప్రసాద్, రొడ్డ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, సైండ్ల సత్యం, కాట అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ రైతుల సమస్యల పరిష్కారానికి

## నేడు వంట వార్పు కార్యక్రమం
## హాజరుకానున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**గోదావరిఖని, జనం సాక్షి:**కెసిఆర్ పాలనలో నిండుకుండను తలపించిన గోదావరి నది ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి జనగామ రైతులకు సాగునీరు ఇవ్వాలి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జనగామ గ్రామ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ జనగామలో శనివారం వంటావార్పు కార్యక్రమం చేపట్టామని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరు కానున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు ప్రారంభమయ్యాయని అన్నారు . గోదావరినదిలో నీరు లేక ఇసుక తేలిందని గోదావరి పరివాహక ప్రాంతమైన జనగామ రైతులు తమ పంట పొలాలకు నీటికోసం గోదావరి నదిలో దాదాపు 600 మీటర్ల మేర బోర్లు వేస్తే గాని నీరు వచ్చే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లంపల్లి నుండి నీటిని వదిలి అన్నారం సుందిళ్ళ బ్యారేజీ గేట్లు మూసివేయాలన్నారు . జనగామ గ్రామ రైతుల సమస్యల పరిష్కారం కోసం శనివారం గ్రామంలో రైతులతో కలిసి వంటావార్పు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ హజరవుతారని, జనగామ రైతులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుకంటి చందర్ కోరారు.

# ముస్తాబాద్ మండల వ్యవసాయ అధికారిగా బాధ్యత స్వీకరించిన అనూష

**ముస్తాబాద్ అక్టోబర్ 18 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారిగా బాధ్యత స్వీకరించిన కస్తూరి అనూష, సందర్భంగా మాట్లాడుతూ మండల రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానుఅని అన్నారు, రైతులు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలన్నారు

# హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధుల నివారణపై విద్యార్థులకు అవగాహన



**జమ్మికుంట, అక్టోబర్18 (జనం సాక్షి):** ఇల్లంద కుంట మండలంలోని సిరి సేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే 9,10 వ తరగతి విద్యార్థు లకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధుల నివారణ పై పద్మ పాణి సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎన్ఎం సత్య,పి హెచ్ ఎన్ బాలసౌరీలు,పద్మపాణి సొసైటీ లింక్ వర్కర్ భోగం రాజులు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, మరి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని విద్యార్థులకు తెలపడం జరిగిందన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల చిన్న చూపు వివక్షత లేకుండా వారు సమాజంలో కలిసి జీవించాలని తెలిపారు. క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధుల చికిత్స గురించి, కండోమ్ యొక్క ఉపయోగం గూర్చి తెలుపడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యా యులు జగదీశ్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్,ఏఎన్ఎం సత్య,పి హెచ్ ఎన్ బాలసౌరీలు,అంగన్వాడి పాఠశాల టీచర్ బీనవేని రాజ మని,ఆశకార్యకర్త,పాఠశాలటీచర్లు,విద్యార్థులుతదితరులుపాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**శంకరపట్నం అక్టోబర్ 18 జనం సాక్షి**కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి గిట్ల ముకుంద రెడ్డి హాజరై మాట్లాడుతూ... వరి కోతలు ప్రారంభమైనప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను దళారుల నుంచి మోసపోకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అదేవిధంగా రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన అన్నీ హామీలను అమలు చేయాలని, మహిళలకు 2500, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలని, ప్రతి ఒక్కరికి రుణమాఫీ అందించాలని లేనియెడల రాబోయే రోజుల్లో రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జోన్ కమిటీ సభ్యులు వాసుదేవ్, చక్రపాణి, పిట్టల తిరుపతి, కొమ్మ రాజుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కవల పిల్లలకు రక్తదానం

## 64 సార్లు రక్తదానం చేసిన న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి



**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 18 (జనంసాక్షి)**ప్రమాదకర పరిస్థి తుల్లో అత్యంత అరుదైన "ఓ నెగటివ్" గ్రూప్ రక్తాన్ని గత 30 ఏళ్లుగా దానం చేస్తు న్నానని, ఎంతో మంది రోగుల ప్రాణా లు కాపాడడంతో పాటు నేటివరకు 64 సార్లు రక్తదానం చేశానని బీజేపీ నేత, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన అనుమల్ల రాజేందర్ దంపతులకు 12 రోజుల క్రితం ఇద్దరు కవల పిల్లలు జన్మించగా వారిద్దరు తీవ్ర రక్తహీనతతో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టడుతూ నగరంలోని స్టార్ పిల్లల దవాఖానలో చికిత్స పొందుతుండగా "ఓ నెగటివ్" రక్తం అత్యవసరం కాగా బీజేపీ అనుబంధ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్ ను సంప్రదించగా దూలం కళ్యాణ్ బేతి మహేందర్ రెడ్డికి తెలుపగా మహేందర్ రెడ్డి వెంటనే వెళ్లి "ఓ నెగటివ్" రక్తాన్ని ఆ 12 రోజుల కవల పిల్లలకు దానం చేసి వారి ప్రాణాలు కాపాడడం జరిగిందని తెలిపారు. ఈ రక్తదానం ద్వారా మహేందర్ రెడ్డి నేటివరకు 64 సార్లు ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేసినట్లు వివరించారు. రక్తదానం చేసిన బేతి మహేందర్ రెడ్డిని కరీంనగర్ బార్ అసోసియేషన్ సీనియర్, జూనియర్ న్యాయవాదులతో పాటు 40 డివిజన్ ప్రముఖులు, బీజేపీ పార్టీ శ్రేయోభిలాషులు తదితరులు అభినందించారు.

# మండలం ఏ.ఇ.గా ఎం.వరలక్ష్మి

**రామగిరి, జనం సాక్షి:**మండలం ఏ.ఇ గా ఎం. వరలక్ష్మి ఏ.ఇ పి ఆర్ గా విధినిర్వహణలో చేరారుఈమె ముత్తారం మండలము (స్పెషల్ ఏ.ఇ)నుండి రామగిరి మండలం నకు వచ్చారు. గతంలో పని చేసిన రవీందర్ ఏ.ఇ 6 నెలల క్రితం భూపాలపల్లి జిల్లాకు బదిలీ పై వెళ్ళారు.

## ఉపాధిహామీ పనులకు సంభందించి గ్రామసభ



**రామగిరి, జనం సాక్షి:**రామగిరి మ ండలం బుధ వా రం పేట గ్రామ పంచాయతీ కార్యా లయం లో ఉపాధి హామీ పనులకు సంభందించి 2025-26 సం నకు, గ్రామ సభ నిర్వహించి పనులను గుర్తించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిడిఓ శైలజా రాణి, టి ఎ అఖిల, పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్ మరియు గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

## బీజేపీ నాయకులు వెంకటరమణ




**గోదావరిఖని, జనం సాక్షి:**రామగుం డం - మణుగూరు రైల్వే లైన్ త్వరిత గతిన పూర్తి కావటానికి కేంద్ర ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ అధికారులను నియమించింది. రామగుం డం నుండి కమాన్పూర్, మంథని,మంథని ముత్తా రం భూపాల్ పల్లి, ఖానాపూర్ , మేడారం మీదుగా మణుగూరు వరకు 207.80కిమీ బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ పనులు జాప్యం జరుగుతుందని భావించిన కేంద్ర ప్రభుత్వం పనులు సత్వరమే జరుగుటకు గాను నూతనంగా ముగ్గురు ఉన్నతాధికారులకు బాధ్యతలు అప్పగించింది. సబ్ కలెక్టర్ భూపాల్ పల్లి జిల్లా మణుగూరు, ఖానాపూర్ లను, ఆర్ డీ ఓ బూపాలపెల్లి, గన్ పూర్, బుపాలపెల్లి,మల్ హర్ మండలా లు, పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్: మంథని, రామగిరి,కమాన్పూర్, రామగుండం మండలాలలో రైల్వే బ్రాడ్ గేజ్ త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కేంద్ర ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది అని వెంకటరమణ తెలిపారు. ఇప్పటికైనా అధికారులు రామగుండం మణుగూరు రైల్వే పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బీ జే పీ నాయకులు, మాజీ డీ ఆర్ యూ సీ సీ సభ్యులు క్యాతం వెంకటరమణ కోరారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



**సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 18 (జనం సాక్షి)**గ్రామ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని గ్రామ మాజీ సర్పంచ్ లు డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని అంబేద్కర్ చౌక్ వద్ద గ్రామ మాజీ సర్పంచులు తాజా మాజీ సర్పంచ్ ల జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచులు అనేక అభివృద్ధి పనులు చేశారని, ఒక్కో సర్పంచ్ కు 50 వేల నుండి కోటి రూపాయల వరకు ప్రభుత్వం నుండి బిల్లులు రావాల్సి ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం సర్పంచ్ ల చేత గ్రామ అభివృద్ధి పనులు చేయించుకుని నిధులు మంజూరు చేయలేక పోయిందన్నారు. సర్పంచ్ ల పదవీకాలం ముగిసి పది నెలలు గడిచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మండల స్థాయి అధికారుల నుండి సీఎం వరకు అనేక వినతి పత్రాలు అందించినా ఎవరు స్పందించడం లేదన్నారు. ఇప్పటికే అనేకమంది సర్పంచులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. త్వరితగతిన ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు తొలగించిన నగర పాలకసంస్థ సిబ్బంది

**గోదావరిఖని, జనం సాక్షి:**రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణశ్రీ ఆదేశాల ప్రకారం మునిసిపల్ కార్యాలయం నుండి గోదావరి ఖని చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ పై ఉన్న ఆక్రమణలను రామగుండం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు తొలగిస్తున్నారు. గురువారం ప్రారంభమైన ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగింది. శనివారం కూడా ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించే కార్యక్రమం కొనసాగుతుందని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.